నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**వహీదా రెహమాన్**

బాలీవుడ్ సీనియర్ నటి వహీదా రెహమాన్‌కు ఈ ఏడాది అత్యున్నత సినీ పురస్కారం ‘దాదాసాహెబ్ ఫాల్కే’ అవార్డును సెప్టెంబర్ 26న ప్రకటించారు. తమిళనాడులో జన్మించిన ఆమె, 1955లో అక్కినేని నాగేశ్వరరావు నటించిన తెలుగు సినిమా ‘రోజులు మారాయి’తో నటిగా మారారు. కొన్ని తెలుగు సినిమాల తర్వాత హిందీ సినిమాల్లోనే ఎక్కువగా నటించారు. ఆమెకు 1972లో పద్మశ్రీ, 2011లో పద్మభూషణ్ అవార్డులు లభించాయి.

nipuna
Every Wednesday Free Supplement
11 అక్టోబర్ 2023
పేజీలు 8

# మొట్టమొదటి సమీకృత లాజిస్టిక్స్ పార్కు ఎక్కడ ఉంది?

గ్రూప్స్ స్పెషల్

## జియోగ్రఫీ

1. ప్రణాళిక సంఘం రూపొందించిన 12వ పంచ వర్ష ప్రణాళిక పత్రంలో ఏ జిల్లాలు మోస్ట్ హంగర్‌గా నిలిచాయి?
ఎ. ఖమ్మం బి. మహబూబ్‌నగర్
సి. నల్గొండ డి. ఆదిలాబాద్
1) ఎ, బి 2) సి, డి
3) సి, ఎ 4) డి, ఎ

2. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (RGIA), 2022 సంవత్సరంలో వరల్డ్ టాప్ 100 ఎయిర్‌పోర్ట్ లీగ్‌లో ఏ స్థానంలో ఉన్నది?
1) 60 2) 61 3) 62 4) 63

3. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) పద్ధతిలో అభివృద్ధి చేసిన మొట్టమొదటి సమీకృత లాజిస్టిక్స్ పార్కు ఎక్కడ ఉంది?
1) రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం మంగళ పల్లి
2) రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్
3) రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల
4) రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం రామ్‌పోల్

4. భారతదేశంలో టెలిడెన్సిటీలో నవంబర్ - 2022 నాటికి తెలంగాణ రాష్ట్రం ఏ స్థానంలో ఉంది?
1) 1 2) 9 3) 11 4) 5

5. కింది వాక్యాలను పరిశీలించండి
ఎ. తెలంగాణ రాష్ట్రంలో దినపత్రికలు, వార, మాసపత్రికలు, ఇతర పత్రికలు ప్రచురణల్లో 60 శాతానికి పైగా తెలుగులో ప్రచురణ అవుతున్నాయి
బి. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 15 ఆల్ ఇండియా రేడియో స్టేషన్లు ఉన్నాయి
పై వాక్యాల్లో సరైనవి గుర్తించండి
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

6. కోవిడ్-19 టీకా 18+ వయస్సు గ్రూపుల్లో ముందస్తు (బూస్టర్) టీకాలో ఏ జిల్లా 100 శాతం సాధించింది?
1) హైదరాబాద్ 2) రంగారెడ్డి
3) సంగారెడ్డి
4) మేడ్చల్-మల్కాజిగిరి

7. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS-5 ) 2019-21 ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి?
ఎ. తెలంగాణలో అక్షరాస్యత 73.4 శాతం
బి. భారతదేశంలో 57 శాతానికి పైగా స్త్రీలు రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారు
1) ఎ, బి సరికాదు 2) బి
3) ఎ 4) ఎ, బి

8. కింది వాటిని జతపరచండి .

| పథకం | ప్రారంభించిన సంవత్సరం | |
|---|---|---|
| ఎ. అమ్మ ఒడి | I. 2018 | 1) ఎ-I, బి- II, సి-III, డి-IV |
| బి. కేసీఆర్ కిట్ | II. 2017 | 2) ఎ-II, బి-I, సి-III, డి-IV |
| సి. కేసీఆర్ పోషకాహార కిట్ | III. 2022 | 3) ఎ-IV, బి-I, సి-II, డి-III |
| డి. ఆరోగ్యలక్ష్మి | IV. 2015 | 4) ఎ-III , బి-II, సి-I, డి-IV |

9. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి
ఎ. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2022
బి. చిరుధాన్యాల ప్రాముఖ్యతను గుర్తించి ఒడిసా రాష్ట్రంలో 2017లో కేంబ్రిడ్జి యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఒడిసా మిల్లెట్ మిషన్ 9 (OMM) ను ప్రారంభించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీ కాదు

10. ‘‘గిరి వికాసం’’ పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటి?
1) షెడ్యూల్డ్ తెగకు (ST), షెడ్యూల్డ్ కులాలకు (SC) చెందిన చిన్న, సన్నకారు రైతులకు, సాగు చేయలేని వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం
2) షెడ్యూల్డ్ కులాలకు (SC) చెందిన చిన్న, సన్నకారు రైతులకు, సాగు చేయలేని వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం
3) షెడ్యూల్డ్ తెగకు (ST) చెందిన చిన్న, సన్నకారు రైతులకు, సాగు చేయలేని వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం
4) బలహీన వర్గాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులకు, సాగు చేయలేని వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం

11. కింది వాటిని జతపరచండి

| పథకం | ప్రారంభించిన సంవత్సరం | |
|---|---|---|
| ఎ. రెండు పడకల గృహ కార్యక్రమం | I. 2014 | 1) ఎ-III, బి-I, సి- II , డి-IV |
| బి. దళిత బంధు కార్యక్రమం | II. 2021 | 2) ఎ-I , బి-II , సి-III, డి-IV |
| సి. కల్యాణ లక్ష్మి పథకం | III. 2015 | 3) ఎ-IV, బి-I , సి-II, డి-III |
| డి. మన ఊరు- మనబడి | IV. 2022 | 4) ఎ-III , బి-II, సి-I, డి-IV |

12. ఏ సంవత్సరంలో నిరుద్యోగ మహిళల కోసం ‘‘ సంచార మత్స్య విక్రయ కేంద్రాలు ’’ అనే సంక్షేమ పథకాన్ని జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రారంభించారు?
1) 2020 2) 2021
3) 2022 4) 2023

13. కింది వాటిలో సరైనవి గుర్తించండి
ఎ. రెండు పడకల గదుల గృహ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతంలో ఒక్కొక్క గృహానికి నిర్మాణ వ్యయం రూ. 5.04 లక్షలు
బి. రెండు పడకల గదుల గృహ కార్యక్రమంలో పట్టణ ప్రాంతంలో ఒక్కొక్క గృహ నిర్మాణ వ్యయం రూ. 5.3 లక్షలు
సి. రెండు పడకల గదుల గృహ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ పరిధిలో ఒక్కొక్క గృహ నిర్మాణ వ్యయం రూ. రూ.7లక్షల నుంచి రూ.7.90 లక్షల మధ్య వ్యయం అవుతుంది.
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) సి, ఎ

14. కింది వాటిని జతపరచండి
ఎ. T- wallet I. 2017
బి. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ II. 2022
సి. ఆరోగ్య శ్రీ III. 2016
డి. T యాప్ ఫోలియో IV. 2018
1) ఎ-I, బి-II, సి- III, డి-IV
2) ఎ-I , బి-III, సి-II , డి-IV
3) ఎ-I , బి-II, సి-IV, డి-III
4) ఎ-III , బి-I, సి-II, డి-IV

15. e -Taal ప్రాజెక్టులో సరైనవి గుర్తించండి.
ఎ. ప్రభుత్వం నుంచి పౌరులకు, ప్రభుత్వం నుంచి వ్యాపారం , వ్యాపారం నుంచి పౌరులకు ప్రధాన ఇ-గవర్నెన్స్ ప్రోగామ్‌ల కోసం ఇ- లావాదేవీ గణాంకాల సమగ్ర వాస్తవ-సమయ వీక్షణను అందించడానికి e- Taal ఒక వేదికగా పనిచేస్తుంది.
బి. 2022లో ప్రతి 1000 మంది జనాభాకు వార్షిక ఇ-లావాదేవీల సంఖ్య ప్రకారం దేశంలోని నాన్-స్పెషల్ కేటగిరి రాష్ట్రాల్లో తెలంగాణ 2వ స్థానంలో ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీ కాదు




16. మున్సిపల్ కార్పొరేషన్లు, జనాభాను ఆధారంగా చేసుకొని అవరోహణ క్రమంలో అమర్చండి
ఎ. గ్రేటర్ హైదరాబాద్
బి. గ్రేటర్ వరంగల్
సి. నిజామాబాద్ డి. కరీంనగర్
సరైన జవాబును ఎంచుకోండి.
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి, సి
3) ఎ, సి, బి, డి 4) ఎ, డి, బి, సి

17. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం-2023 ప్రకారం. 2023లో తెలంగాణ మొత్తం జనాభాలో పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న జనాభా శాతం ఎంత?
1) 38 శాతం 2) 47.6 శాతం
3) 42. 6 శాతం 4) 49.6 శాతం

18. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఏ జిల్లా అతి తక్కువ లక్ష్యాన్ని సాధించింది?
1. కామారెడ్డి 2. రంగారెడ్డి
3. ములుగు 4. నల్గొండ

19. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అడువుల విస్తీర్ణం ఆధారంగా చేసుకుని అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. ములుగు బి. భద్రాద్రి కొత్తగూడెం
సి. కుమ్రం భీమ్
1) ఎ, బి, సి 2) బి, ఎ, సి
3) ఎ, సి, బి 4) సి, ఎ, బి

20. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అడువుల విస్తీర్ణం శాతం ఆధారంగా చేసుకుని అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. భద్రాద్రి కొత్తగూడెం
బి. నాగర్ కర్నూల్
సి. ములుగు
డి. కుమ్రం భీమ్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) డి, ఎ, సి, బి 4) ఎ, డి, సి, బి

21. కింది వాటిలో సరైనవి గుర్తించండి .
ఎ. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం, మొత్తం జనాభాలో వికలాంగులు 2.99 శాతం ఉన్నారు
బి. వికలాంగుల సేవల నిమిత్తం ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 155326
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

22. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో సీనియర్ సిటిజన్లు 10.34 శాతం ఉన్నారు.
బి. సీనియర్ సిటిజన్లకు సంబంధించిన ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 14567
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీ కాదు

23. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాల గృహ అవసరాల కోసం ఎన్ని యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా ఉచితంగా అందిస్తుంది?
1) 100 2) 50
3) 101 4) 151

24. తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధిక గ్రామీణ జనాభా శాతం గల జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి
ఎ. ములుగు బి. నారాయణపేట
సి. మెదక్ డి. మహబూబాబాద్
1) ఎ, డి, సి, బి 2) ఎ, సి, డి, బి
3) డి, ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

25. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక పట్టణ జనాభా శాతం గల జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. హైదరాబాద్
బి. మేడ్చల్-మల్కాజిగిరి
సి. రంగారెడ్డి డి. హనుమకొండ
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి, సి
3) ఎ, సి, డి, బి 4) బి, ఎ, సి, డి

26. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తంలో గ్రామీణ జనాభా ఎంత శాతం? పట్టణ జనాభా ఎంత శాతం?
1) 62.1 శాతం, 37.9 శాతం
2) 61.1 శాతం, 38.9 శాతం
3) 62 శాతం, 38 శాతం
4) 38.9 శాతం, 62.1 శాతం

27. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో పిల్లల( 0-6 సంవత్సరాలు) జనాభా శాతం ఎంత?
1) 11.1 శాతం 2) 12. 1 శాతం
3) 13.1 శాతం 4) 10.1 శాతం

28. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ఆధారంగా పిల్లల జనాభా శాతం అత్యల్పం గల నాలుగు జిల్లాలు ఏవి?
1) పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, కరీంనగర్
2) రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, హనుమకొండ, కరీంనగర్
3) పెద్దపల్లి, కరీంనగర్, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల
4) పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హనుమకొండ

29. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం పిల్లల జనాభా శాతం ఆధారంగా చేసుకుని అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. జోగులాంబ గద్వాల
బి. నారాయణపేట
సి. కుమ్రం భీమ్
డి. మహబూబ్‌నగర్

30. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత రేటు ఎంత?
1) 66.54 శాతం 2) 65.54 శాతం
3) 67.54 శాతం 4) 64.54 శాతం

31. తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత రేటును ఆధారంగా చేసుకుని కింది జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి
ఎ. హైదరాబాద్
బి. మేడ్చల్-మల్కాజిగిరి
సి. హనుమకొండ డి. రంగారెడ్డి
1) ఎ, డి, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, సి, డి, బి 4) ఎ, డి, సి, బి

32. తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత రేటును ఆధారంగా చేసుకుని కింది జిల్లాలను ఆరోహణ క్రమంలో అమర్చండి
ఎ. జోగులాంబ గద్వాల
బి. నారాయణపేట
సి. నాగర్ కర్నూల్
డి. వనపర్తి
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి, బి
3) ఎ, డి, సి, బి 4) ఎ, బి, డి, సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1-1 | 2-4 | 3-1 | 4-2 |
| 5-3 | 6-3 | 7-4 | 8-1 |
| 9-2 | 10-3 | 11-4 | 12-1 |
| 13-3 | 14-1 | 15-3 | 16-1 |
| 17-2 | 18-1 | 19-1 | 20-2 |
| 21-3 | 22-2 | 23-3 | 24-4 |
| 25-1 | 26-2 | 27-1 | 28-4 |
| 29-2 | 30-1 | 31-2 | 32-1 |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్